# సువార్త

## సువార్త ప్రకటన

## 289 క్రీస్తే పాపుల గతి

రా – మధ్యమావతి తా– త్రిపుట

ఇంక నేమి గతి యున్నది – మానవులారా – యింక నేమి గతి యున్నది – పాపులకోస – మింక నేమి గతి యున్నది = యొకం డైనం బుణ్యాత్ముం – డుర్వి లేండని ముందె – ప్రకటించి దావీదు – పల్కె వేదము నందు ॥ఇంక॥

1. ఇల రక్షకుండు లేమిని – గొఱ్ఱెల మంద – లిలం జెల్ల చెదు రాయెను = పులులం బోలిన దైవ – ములు గురువులు పెక్కు – గల రేల వారు పద్ధతి జూప జాలరు ॥ఇంక॥
2. దురితము లణంగింపంగం – బాపుల నెల్ల – దరిం జేర్చి బ్రతికింపగ = పర మేశ్వరుండు తన – వరపుత్రుం డగు క్రీస్తున్ – ధర కంపె నయ్యేసు – శరణం జొరకయున్న ॥ఇంక॥

– పురుషోత్తము చౌదరి

## 290 తప్పిపోయిన వారిని మేలుకొల్పుట

రా – ఆనందభైరవి తా – త్రిపుట

ఎందుకు మఱచితివి – యేసుని ప్రేమ – ఎందుకు మఱచితివి = ఎందుకు మఱచితివి – పొందితివి నిందలు – సుందర మగునట్టి – సుఖమైన ప్రభు ప్రేమ ॥నెందుకు॥

1. దేవగ్రంథము నీవు – చదువలేదా – భావమున దానిం గైకొనలేదా = సేవక వృత్తులు – సేయక పోతివి – చావరాని చావు – సంపాదించితి వయ్యో ॥ఎందుకు॥



2. చిందెను రక్తము – సిలువపైనిం – పొందెను గష్టము – మేకుల పోట్ల = నెంద ఱెందఱు కల్వ – రీమెట్టపై నతని – నిందించి చంపిరి – నిర్దయులై యకటా ॥ఎందుకు॥
3. పాపేచ్ఛలోనుండి – మరలి వాని – శ్రీ పాదములు బట్టుము ప్రార్థించుము = కాపాడుటకు దయతోం – గనిపెట్టి యున్నాండు – పాపి నీ విభుండైన – ప్రభు మార్గమునం బొమ్ము ॥ఎందుకు॥

–దావీదు చౌదరి

## 291 శాశ్వత ధనము

రా – నాట తా – ఏక

ధరణిలోని ధనము లెల్ల – ధరణిపాలై పోవును = గరిమతోడ నీవు గైకొను – నిరత ముండెడి ధనమును ॥ధరణి॥

1. యేసు నందు నిత్యజీవం – బిపుడు దేవుం డిచ్చును = తీసికొనుము దాని వేగము – దివ్య వరముగ నమ్మికన్ ॥ధరణి॥
2. విడువు నీదు పాపములను – తడవుంజేయుం బోకుమీ = విడువ కున్న నీకుం గల్గు – వేద నాధికంబుపో ॥ధరణి॥
3. పరుల మాటలం బట్టి నీవు – పడకు మోస మందున = నరుల కొఱకు జీవ మిచ్చిన – పరమధాముని నమ్ముమీ ॥ధరణి॥
4. తలంచుకొనుమీ ధరణిలోన – నిలుచు కాల మంతట = విలువలేని యేసు ప్రేమ – విధము చక్కంగ నెఱుంగుచు ॥ధరణి॥
5. దేవ కృపను బోలునట్టి – దివ్య భాగ్య మొకటియున్ = నీవు చూడ బోవు మిత్ర – నేట నెచట వెదకినన్ ॥ధరణి॥

– పులిపాక జగన్నాథము